SAKSHI 14 NOV 2020

# 16న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ విడుదల

యానాం: ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు 30వ యానాం నియోజకవర్గానికి సంబంధించి ఫొటో ఎలక్టోరల్ రోల్స్-2021 పబ్లిష్ చేసి ఈ నెల 16న ప్రజలు చూసేందుకు వీలుగా విడుదల చేయనున్నట్లు ఇన్‌చార్జి రీజినల్ అడ్మినిస్ట్రేటర్ గుజ్జు గౌరీసరోజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు స్థానిక ఆర్‌ఏఓ చాంబర్‌లో ఉదయం 9 గంటలకు డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ విడుదలచేయనున్న నేపథ్యంలో వాటికి సంబంధించి ప్రజలు వచ్చేనెల 15 వ తేదీలోగా వాటికి సంబంధించి అభ్యంతరాలను తెలపవచ్చునని అన్నారు. పోలింగ్ బూత్‌లు మార్చుకోవడానికి కమిషన్ నుంచి అనుమతి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిషరీష్ డిపార్ట్‌మెంట్, ద్రాక్షారామ రోడ్‌లోని పోలింగ్ బూత్‌ను గోపాల్‌నగర్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన్‌భవన్‌కు, కనకాలపేటలోని కల్యాణమండపంలోని పోలింగ్ బూత్‌ను ప్రభుత్వ హైస్కూల్‌కు, శ్రీకృష్ణదేవరాయ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను యర్రాగార్డెన్స్‌లోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలుకు, అయ్యన్ననగర్‌లోని కమ్యూనిటీహాలులోని పోలింగ్ బూత్‌ను ప్రాథమిక పాఠశాలకు మార్చినట్లు అదేవిధంగా భీమ్ నగర్‌లోని మల్టీపర్పస్ కమ్యూనిటీహాలును బాబూజగ్జీవన్ రామ్ కల్యాణమండపం గా పోలింగ్ బూత్‌ను ఏర్పాటుచేయడానికి ఎన్నికల కమిషన్ ఆమోదముద్రవేసిందని తెలిపారు. ఎన్నికల డీలింగ్ అధికారి నేతల వంశీకృష్ణ పాల్గొన్నారు.

## నేటి నుంచి చైల్డ్‌లైన్ దోస్తీ వారోత్సవాలు

యానాం: చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నుంచి చైల్డ్‌లైన్ దోస్తీ వారోత్సవాలను యానాంలో నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ రాము శుక్రవారం తెలిపారు. బాలల సంరక్షణ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు గురించి, పిల్లలను ఏవిధంగా సంరక్షించాలి అనే అంశాలపై వివిధ చోట్ల పలు కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాలు ఈనెల 20 వరకు కొనసాగుతాయని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమాన్ని ఇన్‌చార్జి ఆర్‌ఏఓ గౌరీసరోజ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసు వద్ద ప్రారంభిస్తారని తెలిపారు.

## ఘాట్లను శుభ్రపరిచిన అగ్నిమాపకదళ సిబ్బంది

యానాం: కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో స్నానాలఘాట్‌లను యానాం అగ్నిమాపక దళ సిబ్బంది శుక్రవారం శుభ్రపరిచారు. స్థానిక గౌతమీగోదావరి పాయను ఆనుకుని ఉన్న శివమ్ బాత్ వద్దనున్న పుష్కరఘాట్‌ను, కనకాలపేటలోని పుష్కరఘాట్ వద్ద సైతం ఫైర్ ఇంజన్ల సహాయంతో పదిమంది సిబ్బంది శుభ్రపరిచారు.

## నలుగురికి పదోన్నతి

యానాం: యానాంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతిని మంజూరు చేస్తూ శుక్రవారం పుదుచ్చేరి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి వి.జయశంకర్ ఆదేశాలు జారీచేశారు. డెలిగేట్ ఆఫీసులో అసిస్టెంట్‌గా ఉన్న అనిమిల్లి సత్యనారాయణను పుదుచ్చేరి లేబర్ ఆఫీస్‌లో సూపరింటెండెంట్‌గా, ఆదిద్రావిడశాఖలో అసిస్టెంట్‌గా ఉన్న చింతా వెంకటేశ్వరరావును పుదుచ్చేరిలోని స్కూల్ ఎడ్యుకేషన్‌లో సూపరింటెండెంట్‌గా, డీడీఏటీలో పనిచేస్తున్న బేతాళంకుమార్‌ను పోలీస్‌శాఖలో సూపరింటెండెంట్‌గాను ఆర్‌ఏఓ ఆఫీసులో అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పెసల ఓమ్‌నమశ్శివాయను పుదుచ్చేరి చీఫ్ సెక్రటరియేట్‌లో సూపరింటెండెంట్‌గాను నియమించారు.

ENADU

14 NOV 2020

## స్నానఘట్టాలు పరిశుభ్రం

యానాం, న్యూస్‌టుడే: కార్తిక మాసం సోమవారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వేకువజామున స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కనకాలపేట స్నానఘట్టాన్ని, రాజీవ్‌బీచ్‌లోని ప్రధాన స్నానఘట్టాన్ని అగ్నిమాపక సిబ్బంది శుభ్రం చేశారు. అంతకు ముందు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పూడికలు తొలగించారు.

## ఓటర్ల జాబితా పరిశీలకుడిగా జయంత్‌కుమార్ రే

**యానాం:** యానాంలో సోమవారం నుంచి ప్రారంభమవుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలకుడిగా పుదుచ్చేరి స్వపరిపాలనశాఖ కార్యదర్శి జయంత్‌కుమార్ రేను ఎన్నికలశాఖ నియమించినట్లు ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి గుజ్జు గౌరీసరోజ తెలిపారు. ప్రత్యే ఓటర్ల నమోదు కార్యక్రమం డిసెంబరు 15 వరకు జరగనుందన్నారు.

ANDHRA JYOTHI

14 NOV 2020 ANDHRA JYOTHI

## పదోన్నతులు

యానాం, నవంబరు 13: పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 104మంది అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ పుదుచ్చేరి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యానాంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అనిమిల్లి సత్యనారాయణ, చింత వెంకటేశ్వరరావు, బేతలం కుమార్, పెసల ఓమ్‌నమాశివాయలకు పదోన్నతి లభించింది.

VELUGU

14 NOV 2020

## 104 మంది అసిస్టెంట్లకి పదోన్నతులు

యానాం, నవంబరు13(వెలుగు విలేకరి): పుదుచ్చేరి ప్రభుత్వ పాలనా యంత్రాంగం పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో అనేక ప్రభుత్వశాఖల్లో అసిస్టెంట్లుగా పనిచేస్తూ సీనియార్టీ కలిగివున్న 104 మందికి సూపరింటెండెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ పుదుచ్చేరి జీఏడి యంత్రాంగం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వాటికి సంబంధించి 100 మంది పుదుచ్చేరి, కారైకాల్, మాహే ప్రాంతాలకి చెందిన అసిస్టెంట్లు వేరేవేరే ప్రాంతాలకి పదోన్నతిపై బదిలీ అయ్యారు. యానాంకి సంబంధించి నాలుగు ప్రభుత్వశాళఖల్లో పనిచేస్తున్న బేతాళం కుమార్ పుదుచ్చేరి పోలీస్‌శాఖకి, అనిమెల్లి సత్యనారాయణను పుదుచ్చేరి కార్మికశాఖకి, చింతా వెంకటేశ్వరరావును పుదుచ్చేరి పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌కి, పెసల ఓమ్‌నమశ్శివాయను పుదుచ్చేరి ప్రధాన సెక్రటేరియట్‌కి సూపరింటెండెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

